# నాపరాయి పరిశ్రమ యజమానులతో మంత్రుల ఆత్మీయ సమావేశం

**(మొదటి పేజీ తరువాయి)** ఈ సందర్భంగా నాపరాయి,మైనింగ్ పరిశ్రమల పై సమీక్షా అనంతరం ఆర్థిక మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డి మాట్లాడుతూ పది మందికి ఉపాధి కల్పించడంలో నాపరాయి పరిశ్రమలది కీలక పాత్ర అని చెప్పారు.డెడ్‌రెంట్ పై గనులశాఖ మంత్రి మీకు శుభవార్త చెప్పారన్నారు.కరెంట్ చార్జీల విషయంలో సీఎం హామీ నెరవేర్చే దిశగా మంత్రి పెద్దిరెడ్డి మంచి వార్త చెబుతారని తెలిపారు.కోర్టు ఆదేశాల ప్రకారం కాలుష్యనియంత్రణకు సహకరించాలని తెలిపారు.సీఎఫ్‌వో మూడేళ్ల కాలవ్యవధి ప్రకారం విధించే పన్ను వెహికల్ ట్రాకింగ్ సిస్టమ్ పై వెసులుబాటు దిశగా సమీక్షిస్తామని తెలిపారు.రెన్యూవల్ పైన డెడ్‌రెంట్ మూడునెలలకొకసారి కట్టే పద్ధతి పైన యజమానుల అభిప్రాయాలను పరిగణనలోనికి తీసుకుంటామని తెలిపారు.అనుమతుల విషయం నియమ నిబంధలను పాటించి కస్టర్ల ద్వారా పరిశ్రమలు ముందుకు వెళ్లాలని తెలిపారు.గత ప్రభుత్వంలో నాపరాయి పరిశ్రమలు పెరిగినప్పుడు కూడా పోరాడి తగ్గించింది మనమేనన్నారు.డీఎంఎఫ్ నిధుల ద్వారా బనగానపల్లె మౌలిక సదుపాయాల కల్పనకు పెద్దపీట వేయడం జరిగిందని తెలిపారు.మైనింగ్ ఉత్పత్తుల విషయంలో గడువు పై మరింత అధ్యాయనం చేయాలని మైనింగ్ పరిశ్రమలకు ఎటువంటి ఇబ్బందులు వచ్చినా గనులశాఖ మంత్రి సానుకూలంగా స్పందించి పరిష్కరించారని చెప్పారు.ఈ సందర్భంగా బనగానపల్లె ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి మాట్లాడుతూ బనగానపల్లె నియోజకవర్గంలో బనగానపల్లె,అవుకు,కొలిమిగుండ్ల ప్రాంతాల్లో వేలాది కుటుంబాలు నాపరాతి పరిశ్రమ పై ఆధారపడి జీవనం సాగిస్తున్నారని అలాంటి పరిశ్రమ మనుగడ కొనసాగించడం కష్టతరంగా సాగుతుందని ఈ విషయాన్ని ఆర్థిక శాఖ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డికి,మైనింగ్ శాఖ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డిల దృష్టికి తీసుకువెళ్లడంతో వారు శనివారం ఇక్కడి లీజుదారులతో సమీక్షా సమావేశం నిర్వహించడం జరిగిందని తెలిపారు.పరిశ్రమలకు అధిక ప్రాధాన్యత ఇస్తున్న ప్రభుత్వం ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వమని తెలిపారు.ఈ కార్యక్రమంలో జెడ్పీ చైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డి,నంద్యాల ఎంపి పోచా బ్రహ్మానందరెడ్డి,నంద్యాల జిల్లా కలెక్టర్ మనజీర్ జిలాని సామూన్,అవుకు మండల వైసీపీ కన్వీనర్ కాటసాని తిరుపాల్‌రెడ్డి,బనగానపల్లె నియోజకవర్గ వైసీపీ యువనాయకులు కాటసాని ఓబుళరెడ్డి,వైసీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుండం శేషిరెడ్డి,వైసీపీ జిల్లా యువజన విభాగం అధ్యక్షులు గుండం నాగేశ్వరరెడ్డి,శనివారపు వెంకట్రామిరెడ్డి, నాపరాయి పరిశ్రమలు,లారీ యజమానులు,లీజుదారులు తదితరులు పాల్గొన్నారు.

## పట్టాల పంపిణీపై అవకతవకలు..

**ఆదోని రూరల్,నవంబరు 18,ప్రభాతవార్త :** పట్టణంలో ఇంటి పట్టా లబ్దిదారులకు పట్టాల పంపిణీపై అవకతవకలు ఉన్నాయని కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ బి నీలకంతప్ప,మాజీ కౌన్సిలర్,కాంగ్రెస్ పార్టీ కోఆప్షన్ మెంబర్ దిలీప్‌దోకాలు అన్నారు. శనివారం జిల్లా కాంగ్రెస్ పార్టీ ఆదేశానుసారంతో స్థానిక కార్యాలయంలో మండల స్థాయి సమావేశం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ సమావేశంలో నియోజకవర్గ సమస్యలపై ప్రస్తావించడం జరిగిందన్నారు. కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నియోజకవర్గ ప్రజల సమస్యలపై ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మారుతిరావు,పట్టణ కార్యదర్శి సాయినాథ్, యువజన అధ్యక్షుడు దేవిశెట్టి వీరేష్,ఐఎన్‌టియుసి నాయకుడు జయరాం, మద్దిలేటి,మాణిక్యరాజు,నిసార్ అహ్మద్,రామాంజి,నాగేష్,మోహన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## నేడు విధ్యుత్‌కు సరఫరాకు అంతరాయం

**నందికొట్కూరు,నవంబర్ 18,ప్రభాతవార్త:** నియోజకవర్గ పరిధిలోని నందికొట్కూరు, మిడుతూరు, పగిద్యాల,జూపాడుబంగ్లా మండలాలలో ఆదివారం విధ్యుత్‌కు సంభంధించిన మెయింటనెన్స్ పనులు ఉన్నందున ఉదయం ఆరు గంటల నుండి 10గంటల వరకు విధ్యుత్ సరఫరా నిలిపి వేయబడుతుందని డిప్యూటి ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు చెన్నారెడ్డి తెలిపారు. కావున పట్టణ ప్రజలు, రైతులు, మండల వినియోగదారులు సహకరించాలని ఆయన తెలిపారు.

## రైతులు రబీలో
## ఆరుతడి పంటలు సాగుచేసుకోవాలి

**ఆళ్లగడ్డ, నవంబరు 18, ప్రభాతవార్తః** వర్షాభావ పరిస్థితుల వల్ల ఈఏడాది రబీ సాగు పంటలకు తెలుగుగంగ, కెసికెనాల్‌కు నీరు విడుదల చేయడం లేదు కాబట్టి వరిసాగు పంటలు వేసుకోకుండా ఆరుతడి పంటలు వేసుకోవాలని ఆళ్లగడ్డ మండల వ్యవసాయ అధికారి కిశోర్‌కుమార్‌రెడ్డి సూచించారు. శనివారం మండల పరిధిలోని ఆహోబిలం, బాచెపల్లె, మిట్టపల్లె గ్రామాల్లోని రైతులు రబీలో వరిపంట సాగుస్థానంలో వర్షాభావ పరిస్థితుల కారణంగా అరుతడి పంటలు సాగుచేసుకోవాలని అవగాహన కల్పించారు.ఈకార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి గ్రామాల అగ్రికల్చర్ అసిస్టెంట్‌లు తదితరులు పాల్గొన్నారు.

## " విజ్ఞాన సముదాయాలపై 'వివక్ష .."

**(మొదటి పేజీ తరువాయి)** ప్రతి రోజు లక్షలాదిమంది పేద, మధ్యతరగతి వర్గాలకు చెందిన ప్రజలు, పాఠకులు, విద్యార్థులు గ్రంథాలయాలను ఉపయోగించుకొని ఎంతగానో సమాచారం పొందుతున్నారు. రాష్ట్రంలో గ్రంథాలయ వ్యవస్థ ప్రారంభించి సుమారు 56సంవత్సరాలు గడుస్తున్నా శిథిలమైన భవనాలలోనే గ్రంథాలయాలు కొనసాగుతుండడం తీవ్ర ఆవేదన కలిగించే అంశం. సమాజానికి విజ్ఞానం అందించే ఏంతో ప్రాధాన్యత కలిగిన గ్రంథాలయాలపై పాలకుల వివక్ష భావిభారత పౌరులైన ప్రజలకు తీవ్ర ఇబ్బందులను కలుగజేస్తోంది. జిల్లాలో 59గ్రంథాలయాలు ఉండగా కేవలం ఇందులో సగం గ్రంథాలయాలకు కుడా సొంతభవనాలు లేవంటే పరిస్థితి ఎంత దయనీయంగా వుందో అర్థమౌతోంది. సుమారు 30కి పైగా గ్రంథాలయాలకు సొంత భవనాలు లేక అరకొర వసతులతో కూడిన భవనాల్లో కొనసాగు తుండడంతో పాఠకులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. మరోవైపు చాలా గ్రంథాలయాలు ఎటువంటి అద్దెలేని చావిడిలు, శిథిలమైన ప్రభుత్వ భవనాల్లో కొనసాగుతుండడంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. చాలా గ్రంథాలయాల్లో కనీసం కూర్చొవడానికి మౌలిక వసతులు లేని దుస్థితిలో కొనసాగుతుండడం ఆందోళన కలిగించే అంశం. ముఖ్యంగా వర్షా కాలంలో సరైన వసతులు లేమి కారణంగా ఏంతో విలువైన పుస్తకాలు సైతం తడిసి పోయో పరిస్థితి నెలకొంది. దీంతో ప్రజలకు, పాఠకులకు ఉపయోగపడాల్సిన విలువైన సంపద పాడైపోయో పరిస్థితులు నెలకొంటున్నా పట్టించుకునే నాథుడే కరువయ్యాడు. గ్రంథాలయాలకు వచ్చే విద్యార్థులు, వివిధవర్గాల ప్రజలకు సరైన సౌకర్యాలు లేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. మరోవైపు అన్ని శాఖల్లో ఇప్పటికే అన్‌లైన్ వ్యవస్థ వున్నా, సరైన భవన వసతులు విద్యుత్ సౌకర్యాలు లేక గ్రంథాలయాల్లో అన్‌లైన్ సౌకర్యం కూడా పూర్తి స్థాయిలో కల్పించలేని పరిస్థితి గ్రంథాలయ వ్యవస్థలో నెలకొంది. మరోవైపు భవన నిర్మాణాలకు నిధులు వున్నా అనేక ప్రాంతాల్లో స్థలం లేని కారణంగా నిర్మాణాలకు నోచుకోవడం లేదని అధికారులు పేర్కొంటున్నారు. దాతలు ఉదారంగా ముందుకొచ్చి స్థలం అందిస్తే భవనాలు సమకూరుస్తామని అశాఖ అధికారులు పేర్కొంటున్నారు. ప్రభుత్వం చొరవ తీసుకొని గ్రంథాలయాలకు కనీస వసతులైన సొంత భవనాలు, విద్యుత్, అన్‌లైన్ తదితర సమస్యలను పరిష్కరించాలని ప్రజలు కోరుతున్నారు. ప్రజలకు విజ్ఞానాన్ని, దిన పత్రికల ద్వారా ప్రతిరోజు సమాచారాన్ని అందిస్తున్న గ్రందాలయాలపై వెంటనే చర్యలు చేపట్టాల్సిన అవసరం ఎంతైనావుందని పలువురు విజ్ఞప్తిచేస్తున్నారు. మరోవైపు గ్రంథాలయాల్లో పనిచేసే ఉద్యోగులు కూడా అనేక సమస్యలను ఎదుర్కొంటున్నారు. ఒక్కో గ్రంథాలయంలో అధికారి, సిబ్బందితో కలిపి ఇద్దరు, ముగ్గురు ఉండాల్సిన గ్రంథాలయాల్లో సైతం ఒక్కరే ఉద్యోగులు అంతా తామై నెట్టుకొస్తున్న పరిస్థితి. అందులో కూడా ఏళ్ల తరబడి కాంట్రాక్టు ఉద్యోగులుగా పని చేస్తుండడం గమనార్హం. కింది స్థాయి సిబ్బంది లేక పోవడంతో గ్రంథాలయాధికారి వ్యక్తిగత పనులతో సెలవు పెడితే ఆగ్రంథాలయం మూసి వేయాల్సిన పరిస్థితి అనేక గ్రంథాలయాల్లో కొనసాగుతుండడం బాధాకరం. ప్రభుత్వం ఇప్పటికైనా జ్ఞాన సముపార్జన నిలయాలైన గ్రంథాలయాల అభివృద్ధికి చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా వుంది.

జిల్లాలో బిడిసిల ఎత్తివేత:- గ్రంథాలయాలను మరింత విస్తరించి, గ్రామీణ ప్రజలకు అందుబాటులోకి తేవాలన్న లక్ష్యంతో గత 13ఏళ్ల క్రితం గ్రామ స్థాయిలో బిడిసి(బుక్ డిపాజిట్ సెంటర్)లను ఏర్పాటు చేశారు. ఉమ్మడి కర్నూల్ జిల్లాలోని సుమారు 500వరకు గ్రామాల్లో బిడిసిలను ఏర్పాటు చేశారు. వీటి ద్వారా కొన్ని దిన, వార పత్రికలు అందుబాటులో వుంచారు. గ్రామీణ ప్రజలకు ఎంతో ఉపయోగకరంగా మారిన ఈ బిడిసిలను కర్నూల్ జిల్లాలో గత 7ఏళ్ల క్రితం చాలా చోట్ల తొలగించి వేశారు. గ్రామీణ ప్రజలకు ఎంతగానో సమాచారాన్ని అందిస్తున్న బిడిసిలను కొనసాగించాలని అయా గ్రామాల ప్రజలు కోరుతున్నారు.

## వరల్డ్ కప్ ఫైనల్ మ్యాచ్‌కు
## 'భారీ బెట్టింగులు'..!

**(మొదటి పేజీ తరువాయి)** బ్యాంకుల్లోనే లావాదేవీలు..

బెట్టింగ్ డబ్బులను మార్చడానికి బ్యాంకులనే వాడుకుంటున్నట్లు సమాచారం.. ఫలానా జట్టుపై డబ్బులు కాయాలంటూ ముందుగానే బుకీకు రూ.20వేల నుంచి రూ.50వేల వరకు అడ్వాన్సు వారి ఖాతాలో వేయాల్సి ఉంటుంది. దీని ద్వారా ప్రతి మ్యాచ్‌లకు బెట్టింగ్ ఆడేందుకు అవకాశం కల్పిస్తారు. ఒకవేళ డబ్బు కట్టిన వ్యక్తి గెలిస్తే తిరిగి ఏటిఎం ద్వారా బదిలీ చేస్తారని తెలుస్తోంది..ఎక్కడ డబ్బులు ముందస్తుగా ఎగవేస్తారోనని ఇలా అడ్వాన్సు ఇప్పించుకుంటున్నట్లు సమాచారం. ఒకవేళ అప్పు ఆడించినా చివరకు ప్రాంసరీ నోట్లపై రాయించుకున్న దాఖలాలున్నట్లు క్రికెట్ అభిమానులు పేర్కొంటున్నారు. జిల్లాలోని వివిధ శాఖలలో పనిచేస్తున్న ఉద్యోగస్తులతో పాటు అన్ని వర్గాల వారు ఈ క్రికెట్‌ను జూదంగా మార్చేస్తున్నారు. ఎక్కడ చూసినా ఇదే చర్చ కొనసాగుతోంది.. కొంతమంది యువకులు తమ సెల్‌ఫోన్‌లలో ఈ మ్యాచ్‌లను తిలకిస్తు బెట్టింగ్‌లకు పాల్పడుతున్నట్లు బహిరంగా రహస్యమే...

పోలీసుల ఉదాసీనత.. జిల్లా పోలీసు యంత్రాంగం బెట్టింగ్‌లు జరగకుండా చర్యలు తీసుకుంటున్నామని చెబుతున్నా అవి ఆచరణకు సాధ్యం కావడం లేదు. జిల్లాకు పశ్చిమాన రాష్ట్ర సరిహద్దు ప్రాంతాలలో బెట్టింగ్ రహస్యంగా జరుతున్నట్లు పోలీసులకు తెలిసినా వారు ఉదాసీనత ప్రదర్శిస్తున్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి..గతంలో బెట్టింగ్‌లో దొరికిన వారిపై నిఘా ఉంచితే డొంకంతా కదులుతుందని, అలాగే కౌన్సిలింగ్ ద్వారా కూడా దీనిని కాస్తా అరికట్టే అవకాశమున్నట్లు విద్యావేత్తలు చర్చించుకుంటున్నారు. మరి ఈ క్రికెట్ బెట్టింగ్‌ను అరికట్టేందుకు పోలీసులు ఏలాంటి చర్యలు తీసుకుంటారో వేచి చూడాల్సిందే..

## మాధవస్వామి అక్రమ సస్పెన్షన్‌ను ఎత్తివేయాలి

**గడివేముల, నవంబర్18, ప్రభాతవార్త;** మాధవస్వామి అక్రమ సస్పెన్షన్‌ను ఎత్తివేయాలని ఏపీటీఎఫ్ నంద్యాల జిల్లా అధ్యక్షులు, ఫ్యాప్టో జిల్లా చైర్మన్ బి.మాధవస్వామి, రాష్ట్ర కార్యదర్శి నగిరి శ్రీనివాసులు డిమాండ్ చేశారు. ఈ మేరకు శనివారం గడివేములలో జరిగిన ఏపీటీఎఫ్ సమావేశంలో ఆయన మాట్లాడుతూ బనగానపల్లెలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల హెచ్ఎం ఈనెల 7వ తేదీన పదో తరగతి ఇంగ్లీష్ మీడియం తరగతి గదిలోకి వెళ్లి విద్యార్థులను, క్లాస్ టీచర్, భౌతికశాస్త్ర ఉపాధ్యాయుడైన బి.మాధవస్వామిని తీవ్రమైన అసభ్య పదజాలంతో దూషించారని, ఆమెపై సమగ్ర విచారణ చేసి తగు చర్యలు తీసుకోవాలని ఏపీటీఎఫ్ నంద్యాల జిల్లా శాఖ పక్షాన ఈనెల 9వ తేదీన జిల్లా విద్యాశఖ అధికారికి విన్నవించడం జరిగిందన్ననరు. అయితే హెచ్ఎంపైన గానీ, సంఘటనకు సంబంధం ఉన్న పదో తరగతి ఇంగ్లిష్ మీడియం విద్యార్థులతో గానీ విచారణ చేయకుండా సంఘటనకు సంబందం లేని 6, 7, 8, 9 తరగతుల్లో ఎంపిక చేయబడ్డ విద్యార్థులతో ప్రశ్నావళిని ఇచ్చి రాయించుకోవడం జరిగిందన్నారు. హెచ్ఎంపై చర్యలు తీసుకోకుండా, అంకితభావంతో పనిచేసే మాధవస్వామిని సస్పెండ్ చేస్తూ ఉమ్మడి జిల్లా డీఈఓ సస్పెన్షన్ ఉత్తర్వులు జారీ చేయడం పలు అనుమానాలకు దారి తీస్తుందని ఆయన చెప్పారు. కాబట్టి జిల్లా ఉన్నతాధికారులు ఇప్పటికైనా నిష్పక్షపాతంతో వ్యవహరించే అధికారులతో సంఘటనకు సంబంధం ఉన్న విద్యార్థులతో సమగ్రమైన విచారణ చపట్టి తప్పు చేసిన వారిపై తగిన చర్యలు తీసుకోవాలన్నారు. లేనిపక్షంలో ఏపీటీఎఫ్ పక్షాన ఫ్యాప్టో, ఏపీ జేఏసీతో కలిసి ఆందోళన కార్యక్రమాలు చేపడతామన్నారు. ఈ సమావేశంలో రాష్ట్ర కౌన్సిలర్‌లు ఎస్.మహబూబ్‌బాషా, ఎ.నాగన్న, జిల్లా కార్యదర్శి ఆవుల మునిస్వామి, మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఎల్.బాలస్వామి, మానపాటి రవి, కె.రాముడు, చంద్రశేఖర్ ఆచారి, మల్లికార్జునయ్య, నాగయ్య, శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

## 5వ రోజు జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు

**ఎమ్మిగనూరు, నవంబర్ 18 ప్రభాతవార్త:** ఎమ్మిగనూరు గ్రంథాలయం నందు జాతీయ గ్రంథాలయ వారోత్సవాలలో భాగంగా 5వ రోజున వ్యాసరచన, చిత్రలేఖన పోటీలు నిర్వహించడం జరిగింది. ఈకార్యక్రమంలో స్థానిక గ్రంథాలయ ఇంచార్జీ హరికృష్ణ, స్థానిక మాచాని సోమప్ప బాలికల ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థినీలు పాల్గొన్నారు. ఈకార్యక్రమంలో ప్రభుత్వ బాలికల కళాశాల ఉపాధ్యాయురాలు హసినా బేగం, మాచాని సోమప్ప ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు విజయలలిత, శారదాదేవి, ఉమాదేవిలు పాల్గొన్నారు.

## రోడ్డు నిబంధనలు పాటిస్తేనే ప్రమాదాలకు
## దూరంగా ఉండవచ్చు -ఎంవిఐ క్రాంతికుమార్

**బేతంచెర్ల, నవంబర్18, ప్రభాతవార్త:** ప్రతి పౌరుదు వాహనాలు నడిపేటప్పుడు రోడ్డు నిబంధనలు పాటిస్తేనే ప్రమాదాలకు దూరంగా ఉండవచ్చన్న విషయాన్ని గుర్తించాలని డోన్ ఎంవిఐ క్రాంతికుమార్,సీఐ ప్రీతమ్‌రెడ్డి,ఎస్ఐ శివశంకర్‌నాయక్‌లు అన్నారు.శనివారం స్థానిక పాణ్యం సిమెంట్స్ కళాశాల నందు విద్యార్థిని,విద్యార్థులకు పవర్ ప్రెజెంటేషన్ ద్వారా రోడ్డు నిబంధనల పై అవగాహన కల్పించడం జరిగింది.ఇందులో భాగంగా ఖచ్చితంగా పాటించాల్సిన నిబంధనలను ఎలా గుర్తించాలి,హెచ్చరికలను ఎలా గుర్తించాలి,సమాచారం తెలిపే గుర్తులు ఎలా ఉంటాయి అన్న వాటిని గురించి వివరించడం జరిగింది.వీటిని తెలిసిన పాటించకపోవడం వల్లనే అధిక ప్రమాదాలు జరిగి ప్రాణాలు గాలిలో కలుస్తున్నాయని వారన్నారు.విద్యావంతులైన మీరు అవగాహన పెంచుకోవడంతోపాటు ఆటోల్లో ఇతర వాహనాల్లో ప్రయాణించేటప్పుడు తప్పనిసరిగా పాటించాల్సిన రోడ్డు నిబంధనల గుర్తులను ఇతర వాహనదారులకు చూపించి వాటి పై అవగాహన పెంచాలని విద్యార్థులకు హితవు పలికారు.ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ బాలకృష్ణ,సిబ్బంది,విద్యార్థులు పాల్గొన్నారు.

## అసత్య ప్రచారాలు మానుకుని..
## వాస్తవాలు ఏమిటో తెలుసుకోవాలి

**- వైఎస్సార్సీపీ పట్టణాధ్యక్షుడు దేవా**

**ఆదోనిటౌన్, నవంబర్18, ప్రభాతవార్త;** తెలుగుదేశం పార్టీ నాయకులు ఊరూరా తిరుగుతూ అసత్య ప్రచారాలు చేస్తున్నారని, వాస్తవాలు ఏమిటో తెలుసుకోవాలని వైఎస్సార్సీపీ పట్టణాధ్యక్షుడు దేవా, మాజీ సీనియర్ కౌన్సిలర్ సింహం నాగేంద్ర అన్నారు. ఏ రాష్ట్రంలోనూ లేనంతగా అభివృద్ధి, సంక్షేమ పథకాలను ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చేపడుతుండగా ఆదోనిలో ఓర్వలేని తెలుగుదేశం పార్టీ నాయకులు లేనిపోని విమర్శలు చేస్తూ ప్రజలను మభ్యపెట్టే ప్రయత్నం చేస్తున్నారని విమర్శలు చేశారు. శనివారం స్థానిక పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. బురద జల్లడమే టీడీపీ శ్రేణులు పనిగా పెట్టుకున్నారని దుయ్యబట్టారు. అధికార పార్టీ నేతలు అరాచకాలు, అక్రమ కేసులు బనాయిస్తున్నారంటూ ప్రచారాలు చేయడం హేయమైన చర్య అన్నారు. 2014 నుంచి 2019 వరకు రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా చంద్రబాబునాయుడు ఉంటూ రాష్ట్ర ఖజానాను ఖాళీ చేస్తూ ఉన్న డబ్బును దోచుకోవడం జరిగిందన్నారు. స్కిల్ స్కాంలో కేసులో అడ్డంగా దొరికి జైలుపాలు అయిన చంద్రబాబునా యుడు రాష్ట్రం కోసం ఏమి చేశారని ప్రశ్నించారు. చంద్రబాబునాయుడు ఫ్యామిలీ, అనుచరులు మాత్రమే దోచుకొని, దాచుకున్నారని ఆరోపించారు. రెండు ఎకరాల ఆసామి చంద్రబాబునాయుడు రూ.2 లక్షల కోట్లు ఎలా సంపాదించారని ప్రశ్నించారు. జీఎస్టీ, స్కిల్ స్కాంలు బయటపడ్డాయని, చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు కేబినెట్ ఆమోదం తెలపకుండానే ఫేక్ స్కిల్ కంపెనీలు సృష్ఠి ంచి రూ.371 కోట్లు ప్రజాధనాన్ని దారి మళ్లించారని, తిరిగి డబ్బులు చంద్రబాబునాయుడు ఖాతాలోకే చేరాయన్నారు. ఈ సమావేశంలో నాయకులు రామ్‌దాసు, తాయన్న పాల్గొన్నారు.

## విద్యార్థులకు వ్యాసరచన పోటీలు

**వెల్దుర్తి,నవంబర్18,ప్రభాతవార్త :** స్థానిక శాఖా గ్రంథాలయంలో 56వ గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా శనివారం విద్యార్థులకు వ్యాసరచన పోటీలను గ్రంథాలయాధికారిణి కవితబాయి ఆధ్వర్యంలో నిర్వహించారు.స్వాతంత్ర్య ఉద్యమంలో ఆంధ్రుల పాత్ర,పర్యావరణ పరిరక్షణ అనే అంశాలపై పరీక్షలు పెట్టారు.ఈ పోటీల్లో విజయం సాధించిన వారికి ముగింపు తేది ఈనెల 20న బహుమతులు అందజేస్తామన్నారు.ఈ కార్యక్రమంలో గ్రంథాలయ కమిటీ సభ్యులు వి.యం.హరిసింహానాయుడు, ఉపాధ్యాయులు మహమ్మద్ బాష తదితరులు పాల్గొన్నారు.

## పగిడ్యాలలో కబడ్డీ శిక్షణా
## శిభిరాన్ని సందర్శించిన ఎంఈఓ ఫైజున్నీసా

**పగిడ్యాల, నవంబరు 18. ప్రభాతవార్త :** స్థానిక జెడ్పీపాఠశాల క్రీడామైదానంలో ఉమ్మడి కర్నూలు జిల్లా అండర్ -17 కబడ్డీ బాలుర జట్టు శిక్షణాశిభిరాన్ని శనివారం నందికొట్కూరు మండల విద్యాశాఖాధికారి ఫైజున్నీసా సందర్శించారు.ఈ సందర్భంగా కబడ్డీజట్టు సభ్యులను పరిచయం చేసుకున్నారు.క్రీడాకారుల వసతులపైఆరాతీశారు.శిక్షణాశిభిరంలో క్రీడాకారులు మెలుకువలు నేర్చుకుని జాతీయ సాయి క్రీడాకారులుగా రాణించాలనీ ఎంఈఓ సూచించారు.ఈ కార్య క్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు మధుసూధ నరావు,పీడి శ్రీకృష్ణ, క్రీడాశ్రీ తోకల పీతాంబరెడ్డి, క్రీడాకారులు పాల్గొన్నారు.

## ఫిర్యాదు పై రహదారి స్థల పరిశీలన

**చాగలమర్రి,నవంబర్18,ప్రభాతవార్త:** కడప జిల్లా ప్రొద్దుటూరు నుంచి చాగలమర్రి హైవేకు అనుసంధానం చేసే నేషనల్ హైవే 440 రహదారిలో భూములు కోల్పోతున్న స్థలాన్ని నంద్యాల ఆర్డీవో శ్రీనివాస్ శనివారం పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్‌హెచ్ 440 రహదారి నిర్మాణంలో భాగంగా 252/3 సర్వేనంబర్‌లో నలుగురు రైతులకు సంబంధించి 59 సెంట్ల భూమిని కోల్పోతున్నరన్నారు.ఈ రహదారి నిర్మాణంలో తమ విలువైన భూములు కోల్పోతున్నమంటూ సంబంధిత రైతులు అభ్యంతరాలు తెలపడంతో ఈ భూములను పరిశీలించడం జరిగిందన్నారు.ఎన్‌హెచ్ ఉన్నతాధికారులతో కలిసి మరొకసారి పరిశీలించి రైతులకు న్యాయం చేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎన్‌హెచ్ ఏఈ సురేంద్రరెడ్డి,మండలసర్వేయర్ మద్దిలేటి,వీఆర్వో వెంకట్రామిరెడ్డి తదితరులు ఉన్నారు.

## క్రీడాకారుడికి ఆర్థిక సహాయం

**చాగలమర్రి,నవంబర్18,ప్రభాతవార్త:** ఆళ్లగడ్డ మండలం ఆర్‌కృష్ణాపురం గ్రామానికి చెందిన విద్యార్థి సమీరాకు రాష్ట్ర నూర్ బాషా సంఘం గౌరవాధ్యక్షులు బాబన్ విద్యార్థిని సన్మానించి రూ.36,500ల ఆర్థిక సహాయాన్ని అందించారు.శనివారం చాగలమర్రి మండల నూర్ బాషా సంఘం అధ్యక్షులు టైలర్ బాషా,టి.పీరయ్య,మరికొందరి ఆధ్వర్యంలో విద్యార్థినిని నంద్యాలకు తీసుకువెళ్లి బాబన్‌చేత సన్మానించి ఆర్థిక సహాయాన్ని అందించడం జరిగింది.ఈ కార్యక్రమంలో పీడీ నాగేంద్ర,మస్తాన్,ఇమామ్ బాషా,జయరాముడు,దస్తగిరి తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ లోక్‌అదాలత్‌ను కక్ష్మిదారులు
## సద్వినియోగం చేసుకునేలా చూడాలి - జడ్జి పి.జె.సుధ



**ఆదోనిలీగల్, నవంబర్18, ప్రభాతవార్త;** వచ్చే నెల 9వ తేదీన జరగబోయే జాతీయ లోక్‌అదాలత్‌ను కక్ష్మిదారులు సద్వినియోగం చేసుకునేలా చూడాలని రెండవ అదనపు జిల్లా న్యాయమూర్తి పి.జె.సుధ అన్నారు. ఈ మేరకు శనివారం స్థానిక కోర్టు సమా వేశ భవనంలో ఇన్సూరెన్స్ కంపెనీ మేనేజర్లు, అడ్వకేట్‌లు, చిట్ ఫండ్ కంపెనీ మేనేజర్‌లు, అడ్వకేట్స్ ఫైనాన్స్ కంపెనీ మేనేజర్లతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా జడ్జి మాట్లాడుతూ పెండింగ్‌లో ఉన్న కేసులను లోక్‌అదాలత్ ద్వారా రాజీ చేయడం గురించి వారివారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. రాజీ మార్గమే రాజమార్గమని, తగ్గితే ఓడినట్లు కాదని, ఇరువురు రాజీ అయితే ఇరువురు గెలిచినట్లేనని ఆమె సూచించారు. ఈ సమావేశంలో ఆయా ఇన్సూరెన్స్ కంపెనీల మేనేజర్లు, అడ్వకేట్లు గిరిధర్, సి.ఆనంద్, ఏజీపీ ఎస్.అంజనప్ప ఉన్నారు.

## సామాజిక సాధికార
## బస్సుయాత్ర విజయవంతం చేయండి

**నంద్యాల, నవంబరు 18, ప్రభాతవార్త ప్రతినిధిః** నంద్యాల ఉదయానంద్ రెసిడెన్షియల్ కాన్ఫరెన్స్ హాల్ నందు నంద్యాల జిల్లా వైయస్ఆర్ పార్టీ నాయకులు కార్యకర్తలతో సమావేశంలో మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి పాల్గొన్నారు. నంద్యాల జిల్లాలో ఈనెల 22న బనగానపల్లె నియోజకవర్గం, 24న శ్రీశైలం నియోజకవర్గం సామాజిక సాధికారిత బస్సుయాత్రను విజయవంతం చేయాలని నాయకులను, కార్యకర్తలను మంత్రి పెద్దిరామచంద్రారెడ్డి, రీజినల్ కో-ఆర్డినేటర్ అకెపాటి అమర్నాథ్‌రెడ్డిలు కోరారు. ఈకార్యక్రమంలో నంద్యాల పార్లమెంటు సభ్యులు పోచా బ్రహ్మానందరెడ్డి, ఎమ్మెల్యేలు కాటసాని రామిరెడ్డి, శిల్పా చక్రపాణిరెడ్డి, శిల్పా రవిచంద్రకిశోర్‌రెడ్డి, జిల్లా వైసీపీ నాయకులు, ప్రతినిధులు పాల్గొన్నారు.

## విద్యార్థులు మంచి జీవన విధానం
## -మంచి ఆహారం తీసుకోవాలి

**నందికొట్కూరు,నవంబర్ 18,ప్రభాతవార్త:** విద్యార్థిని,విద్యార్థులు మంచి జీవన విధానం అలాగే మంచి ఆహారపు అలవాట్లతో మంచి ఆరోగ్యాన్ని సొంతం చేసుకోవాలని డా.వీరం మురళీధర్‌రెడ్డి తెలిపారు. శనివారం స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఎన్.ఎస్.ఎస్.విభాగం ఆధ్వర్యంలో కళాశాల ప్రిన్సిపల్ డా.ఆర్.సునీత అధ్యక్షతన ప్రకృతి వైద్య ధినోత్సవం సందర్భంగా విద్యార్థులకు ప్రకృతి వైద్యంపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సంధర్భంగా వారు మాట్లాడుతు అనుక రోగలు మనం తీసుకునే విషతుల్యమైన ఆహర పానీయాల నుంచే వస్తాయన్నారు. మనం మంచి సూర్యరశ్మిని ఆస్వాదిస్తూ తృణధాన్యాలు, ఆకు కూరలు కూరగాయలు, ఆయా కాలంలో లభించే ఫలాలను ఆహారంగా తీసుకుంటూ రోజు వ్యాయామం చేస్తు ఉంటే ఆనారోగ్యం దరిచేరదని వారు తెలిపారు. ప్రతి రోజు వ్యాయామం చేస్తూ ఆటలలు ఆడడం వలన మనకు శక్తిని కూడ పెంచుతుందని ఎన్.ఎస్.ఎస్.ప్రోగ్రాం అధికారి ఖాజాహుశ్శేన్ తెలిపారు. ఈ కార్యక్రమంలో కో-ఆర్డినేటర్ డా.ఎం.అమరావతి, పి.డి.షేక్ ఆసిఫ్, అద్యాపక బృందం పాల్గొన్నారు.

## విధ్యార్థులకు వ్యాసరచన పోటీలు

**మంత్రాలయం,నవంబర్ 18,ప్రభాతవార్త:**జాతీయ గ్రంథాలయ వారోత స్వాల సందర్భంగా మంత్రాల యంలోని విద్యార్థుకు వ్యాసరచన పోటీలు నిర్వహించినట్లు లైబ్రేరియన్ వసంతలక్ష్మి అన్నారు.ఈ వారోత స్వాల్లో భాగంగా శనివారం విద్యార్థులకు స్వాతంత్ర్య సమరంలో సమాజంపై గ్రంథాలయాల పాత్రఅనే అంశంపై వ్యాసరచన పోటీలు నిర్వహించారు.ప్రకృతి అందాలు అనే అంశంపై చిత్రలేఖన పోటీలు చేశారు.అదేవిధంగా ప్రియదర్శిని పాఠశాల యందు వ్యాసరచన,చిత్రలేఖనం,క్విజ్ పోటీలు నిర్వహించామన్నారు.ఈ పోటీల్లో విజేతలుగా ఎన్నికైన విద్యార్థులకు 20వ తారీఖున స్థానిక గ్రంథాల యంలోబహుమతులు ప్రధానం చేస్తామన్నారు.ఈ కార్యక్రమంలో హెచ్ఎం హంపయ్య,ఉపాధ్యాయులు రామన్న,నాగరాజు నాయక్,ప్రసన్న కుమారి,సుభాషిణి,సబేరా తదితరులు పాల్గొన్నారు.

## జగనన్న ఈ రోడ్లు చూడన్న

**నందికొట్కూరు,నవంబర్ 18,ప్రభాతవార్త:** పట్టణంలోని కె.జి.రోడ్డు బస్టాండు సమీపంలో పడిన గుంతల వద్ద రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు తెలుగుదేశం పార్టీ, జనసేన పార్టీ నాయకులు గుంతల ఆంధ్రప్రదేశ్‌కు దారేది అని కార్యక్రమం నిర్వహించి నిరసన తెలిపారు. శనివారం జరిగిన ఈ కార్యక్రమంలో నాయకులు మాట్లాడుతు రాష్ట్రంలో రహదారులు చెరువులు కుంటలను తలపించే రీతిలో గుంతలు పడ్డాయని ఇంత మట్టికూడ వేయలేని స్థితిలో జగన్ ప్రభుత్వ ఉందని, అభివృద్ధి కుంటుపడి నాలుగున్నర ఏళ్ళు అయిందని, జగన్ పాలన అంత విధ్వంసాలు, ప్రతి పక్షాలపై అక్రమ కేసులు పెట్టి పైశాచిక ఆనందం పడుతున్నాడని, ప్రజలు జగన్ ప్రభుత్వాన్ని సాగనంపేందుకు సిద్దమయ్యారని, అభివృద్ధి జరగాలంటే సైకో పోవాలి సైకిల్ రావాలి అని ప్రజలు కోరుకుంటున్నారని వారు తెలిపారు. రాష్ట్రంలో టిడిపి జనసేన కలిసి అధికారం చేపట్టడం ఖాయమని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐటిడిపి ముర్తుజావలి, ఎస్సీ సెల్ నాయకులు జయసూర్య, న్యాయవాదులు జాకీర్‌హుశ్శేన్, నాగముని, పలుచాని మహేశ్వర్‌రెడ్డి, షకీల్‌అహ్మద్, మద్దిలేటి, పగిద్యాల ఐటిడిపి రాజు, మల్లికార్జురెడ్డి, పాణ్యం వేణు, జనసేన పార్టీ నాయకులు నల్లమల రవికుమార తదితరులు పాల్గొన్నారు.

## నాలుగేళ్లలో గుంత కూడా పూడ్చలేని వైసిపి ప్రభుత్వం

**ఆదోని రూరల్,నవంబరు 18,ప్రభాతవార్త :** వైసిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి నాలుగేళ్ల పూర్తయినా రోడ్లపై గుంతలు కూడా పూడ్చలేదని మాజీ ఎమ్మెల్యే,టిడిపి ఇంచార్జ్ మీనాక్షినాయుడు,జనసేన ఇంచార్జ్ మల్లప్పలు అన్నారు. శనివారం టిడిపి,జనసేన ఉమ్మడి పార్టీల ఆదేశాల మేరకు రాష్ట్రానికి దారేది కార్యక్రమంలో భాగంగా నాగనాథనహళ్లి గ్రామంలో తెదేపా,జనసేన నాయకులతో కలిసి రోడ్డుపై బైఠాయించి నిరసన తెలిపి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి విగ్రహానికి వినతిపత్రం అందచేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వంలో రోడ్లు అద్వాన్నంగా ఉన్నాయన్నారు. అనంతరం మీనాక్షినాయుడు,మల్లప్పలు కలిసి రోడ్డుపై పడిన గుంతలను చూపిస్తూ వైసిపి ప్రభుత్వానికి సెల్ఫీ చాలెంజ్ విసిరారు. టిడిపి నాయకులు రంగన్న,రామస్వామి,లక్ష్మీనారాయణ, తిమ్మప్ప,రంగస్వామి నాయుడు,మండల నాయకులు బసవరాజు,సుబ్బారెడ్డి,విశ్వనాథ్‌గౌడ్,నరసప్ప, శివప్ప,రమేష్ యాదవ్,రాజశేఖర్,మాజీ ఎంపిటిసి అంజి,నాగరాజు,వెంకటేష్,టిడిపి,జనసేన నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## రక్తదానంపై అపోహాలు వద్దు

**నందికొట్కూరు,నవంబర్ 18,ప్రభాతవార్త:** రక్తదానం చేయడం అంటే ఒక ప్రాణం నిలబెట్టడమేనని రక్తదానం చేయడంపై ఎలాంటి అపోహాలు, భయాలు వద్దని ప్రభుత్వ వైద్యశాల సూపరిన్‌డెంట్ ఎస్.రాంబాబు తెలిపారు. శనివారం స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో రెడ్ రిబ్బన్ క్లబ్, ఎన్.ఎస్.ఎస్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపాల్ డా.ఆర్.సునీత మాట్లాడుతు అత్యవసర పరిస్థితులలో రక్తదానం చేయడం చాల హర్షించదగ్గ విషయమని ఆమె తెలిపారు.ఈ కార్యక్రమంలో విద్యార్థినీ విద్యార్థులు, అధ్యాపక బృందం పాల్గొన్నారు.

## విష్ణువర్ధన్‌రెడ్డి ఎన్నికపట్ల నాయకుల సంబరాలు

**మంత్రాలయం,నవంబర్ 18,ప్రభాతవార్త:**మంత్రాలయం నియోజకవర్గ అసెంబ్లీ బిజెపి పార్టీ కన్వీనర్‌గా మాధవరం గ్రామానికి చెందిన నల్లగౌను విష్ణువర్ధన్‌రెడ్డిని పార్టీ అధిష్టానం నియమంచడంతో నియోజకవర్గ బిజెపి నాయకులు,కార్యకర్తలు శనివారం మంత్రాలయంలో సంబరాలు జరుపుకున్నారు. అదేవిధధంగా కౌతాళం మండలం చిరుతపల్లి గ్రామానికి చెందిన చిన్న ఈరన్నను కో-కన్వీనర్‌గా నియమితులయ్యారు.ఈ సందర్భంగా ఇద్దరు నాయకులు బిజెపి రాష్ట్ర అధ్యక్షులు పురందేశ్వరి,జిల్లా అధ్యక్షులు కునిగిరి నీలకంఠకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.పార్టీ అధిష్టానం మాకు ఇచ్చిన బాధ్యతను తప్పకుండా తమ శక్తిమేరకు నిర్వహిస్తామన్నారు.నియోజకవర్గంలో పార్టీని ప్రతిగ్రామంలో బలోపేతం చేస్తామన్నారు.అనంతరం కార్యకర్తలు,అభిమానులు ఒకరికొకరు స్వీట్లు పంచుకొని ఆనందం పంచుకున్నారు.ఈ కార్యక్రమంలో నాయకులు రామకోటిరెడ్డి,మల్లారెడ్డి,పురుషోత్తంగౌడ్,నరసప్ప ,గోపాల్,తిమ్మారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు అద్వాన్నంగా ఉన్నా..
## పట్టించుకోని వైసిపి ప్రభుత్వం

**దేవనకొండ,నవంబరు 18,ప్రభాతవార్త :** గ్రామాల్లో రోడ్లు అద్వాన్నంగా ఉన్నా వైసిపి ప్రభుత్వం పట్టించుకోవడం లేదని టిడిపి మండల కన్వీనర్ విజయభాస్కర్‌గౌడ్ విమర్శించారు. శనివారం టిడిపి-జనసేన ఉమ్మడి కార్యచరణలో భాగంగా ఏపిలో ఉన్న రోడ్ల పరిస్థితిపై నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ వైసిపి పాలనలో రోడ్లు పూర్తిగా పాడైపోయి ప్రమాదాలకు గురై ప్రాణాలు గాలిలో కలిసిపోతున్నా ప్రభుత్వం ఏమాత్రం స్పందించడం లేదన్నారు. ప్రభుత్వ వ్యతిరేక విదానాలపై టిడిపి-జనసేన పార్టీల ఆధ్వర్యంలో ఉద్యమాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి తిమ్మప్ప,టిడిపి నాయకులు బడిగింజల రంగన్న,ఉచ్చీరప్ప,ఆకుల వీరేష్,మలకన్న,మల్లయ్య, రాజశేఖర్‌గౌడ్,డీలర్ బండ్లయ్య,మాల బండ్లయ్య,మస్తాన్,సుభాన్,లక్ష్మన్న, రామాంజనేయులు,తెలుగు యువత నాయకులు రాజాసాహెబ్,కాసీం,చాంద్‌భాషా,జనసేన నాయకులు మక్బుల్,మహానంది, ఆంటోని,రామలక్ష్మణ్,వీరేష్ తదితరులు పాల్గొన్నారు.

## రేషన్ వాహనాలపై మోడీ ఫోటో ఏర్పాటు చేయాలి

**హొళగుంద,నవంబరు 18,ప్రభాతవార్త :** రేషన్ వాహనాలపై ప్రధాని నరేంద్రమోడీ ఫోటో ఏర్పాటు చేయాలని బిజెవైఎం మండల అధ్యక్షులు బసవరాజు అన్నారు. శనివారం తహశీల్దార్ కార్యాలయంలో తహశీల్దార్‌కు వినతిపత్రం అందచేశారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో రేషన్ ద్వారా ఇచ్చే ఆహార ధాన్యాలకు భారత ప్రధాని నరేంద్రమోడీ నాయకత్వంలోని కేంద్రప్రభుత్వం ప్రతి ఏటా రూ.6వేల కోట్లు వెచ్చిస్తోందన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న 1.5కోట్ల రేషన్ కార్డులలో 60శాతంపైగా అంటే 89లక్షల కార్డులకు ఎన్ఎఫ్ఎస్ఏ రేషన్ ద్వారా ఆహార ధాన్యాలు పూర్తిగా అందుతున్నాయన్నారు. మిగిలిన వారికి రాష్ట్ర ప్రభుత్వం వెచ్చిస్తోందన్నారు. ఇదే తరహాలతో భారత రాజ్యాంగం ఉమ్మడి జాబితా ప్రకారం కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల భాగస్వామ్యంతో పలు సంక్షేమ పథకాలు అమలవుతున్నాయన్నారు. కావున ఈ ఏడాది డిసెంబరు 2వ తేదీలోపు రేషన్ వాహనాలపై ప్రధాని మోడీ ఫోటో ఏర్పాటు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షులు ప్రసాద్, చిదానంద,జక్కన్న,చారి మహేష్,బిజెవైఎం,బిజెపి నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

**ఆదోని రూరల్,నవంబరు 18,ప్రభాతవార్త :** రేషన్ పంపిణీ వాహనాలపై భారత ప్రధాని నరేంద్రమోడీ స్టిక్కర్లు ఉంచాలని బిజెవైఎం జిల్లా నాయకులు అంజయ్ కుమార్,మణికంఠలు డిమాండ్ చేశారు. శనివారం భారతీయ జనతా యువ మోర్చ ఆధ్వర్యంలో పట్టణంలోని స్థానిక డిప్యూటీ తహశీల్దార్‌కి వినతిపత్రం అందచేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా అన్ని మండలాల్లో తహశీల్దార్‌కి వినతిపత్రం ఇవ్వాలని బిజెవైఎం రాష్ట్ర అధ్యక్షులు మిట్ట వంశీ,కృష్ణలు పిలుపునివ్వడంతో డిప్యూటీ తహశీల్దార్‌కి వినతిపత్రం అందచేసినట్లు తెలిపారు. బిజెవైఎం జిల్లా అధ్యక్షులు కేశవ్ రామ్‌చౌదరి నాయకత్వంలో జిల్లా వ్యాప్తంగా దశల వారి కార్యక్రమానికి రూపకల్పన జరిగిందని ప్రభుత్వ అధికారులు వెంటనే మోడీ స్టిక్కర్‌ను ఉంచకపోతే డిసెంబరు 2 తర్వాత పెద్దఎత్తున కార్యక్రమం నిర్వహిస్తామని హెచ్చరించారు. కాశీ విశ్వనాథ్,రాహుల్ చవాన్,ఉదయ్,వినోద్ పాల్గొన్నారు.

## బీజేపీకి ఓటు వేస్తే అభివృద్ధికి ఓటు వేసినట్లే..
## ; మాజీ ఎమ్మెల్యే ప్రకాష్‌జైన్



**ఆదోనిటౌన్, నవంబర్18, ప్రభాతవార్త;** తెలంగాణలో ఎన్నికల సందర్భంగా ఖైరతాబాద్ నియోజకవర్గం ప్రాంగణంలోని ఎఫల్నగర్ ఏరియాలో ఎమ్మెల్యే అభ్యర్థి చింతల రామచందర్‌రెడ్డికి మద్దతుగా కర్నూలు జిల్లా ఆదోని నియోజకవర్గం నుంచి మాజీ ఎమ్మెల్యే, బీజేపీ అన్యభాషా రాష్ట్ర కన్వీనర్ ఎన్.ప్రకాష్‌జైన్ శనివారం ప్రచారం నిర్వహించారు. రామచందర్‌రెడ్డికి ఓటర్లు ఓటు వేసి గెలిపించాలని అభ్యర్థించారు. బీజేపీకి ఓటు వేస్తే అభివృద్ధికి ఓటు వేసినట్లేనని ప్రకాష్‌జైన్ ఓటర్లకు వివరించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు ఉప్పర మునిస్వామి, పట్టణ ఉపాధ్యక్షులు గంజి దేవేంద్ర, కార్యదర్శి బోయ ప్రకాష్, యువమోర్చా పట్టణాధ్యక్షులు ఏక్‌బొట్టే శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## అంతర్జాతీయ క్రీడాకారిణికి సత్కారం



**ఆళ్లగడ్డ, నవంబరు 18, ప్రభాతవార్త:** ఆళ్లగడ్డ మండల పరిధిలోని ఆర్ క్రిష్టాపురం జడ్పీ పాఠశాల విద్యార్థిని సమీర బ్యాంకాక్‌లో జరగనున్న అంతర్జాతీయస్థాయి జంప్‌రోప్ పోటీలకు ఎంపికయ్యారు. శనివారం రాష్ట్ర నూర్‌బాష సంఘం గౌరవాధ్యక్షులు డా.బాబన్ అధ్వర్యంలో విద్యార్థినిని ఘనంగా సత్కరించారు. అనంతరం సంఘం చాగలమర్రి మండల టైలర్ బాష బృందం విద్యార్థినికి రూ.36,500 నగదు ఆర్థికసాయంగా అందజేశారు. ఈకార్యక్రమంలో స్కూల్ పిఇటీ నాగేంద్ర, పీరయ్య, మస్తాన్, ఇమామ్ బాష, జయరాముడు, దస్తగిరి తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు వ్యాసరచన పోటీలు



**పగిడ్యాల, నవంబరు 18,ప్రభాతవార్త :** స్థానిక గ్రంథాలయంలో 56వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలలో భాగంగా శనివారం స్థానిక జెడ్పీపాఠశాల విద్యార్థులకు వ్యాసరచన, క్విజ్‌పోటీలునిర్వహించినట్లు గ్రంథాలయ అధికారిణి కె.మద్దమ్మ తెలిపారు. సీనియర్ విద్యార్థులకు స్వాతంత్ర్యం ఉద్యమంలో మహాత్మాగాంధీ పాత్ర ఏమిటి ? జూనియర్ విద్యార్థులకు బాలల దినోత్సవం నవంబరు -14, అంశంపై వ్యాసరచన పోటీలు నిర్వహించారు. ప్రతిభను కనబరిచిన విద్యార్థులకు ఈనెల 20వతేదీన బహుమతులను ప్రధానం చేయడం జరుగుతుందనీ గ్రంథాలయ అధికారిణి కె.మద్దమ్మ తెలిపారు.

## అంగన్వాడీల వేతనాలు పెంచాలి



**నందికొట్కూరు,నవంబర్ 18,ప్రభాతవార్త:** ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు రాష్ట్ర ప్రభుత్వం వెంటనే వేతనాలు పెంచడంతో పాటు పలు సమస్యలు పరిష్కారించాలని అంగన్వాడీ యూనియన్ నాయకులు డిమాండ్ చేశారు. శనివారం సిఐటియు ఆధ్వర్యంలో ఐసిడిఎస్ కార్యాలయం వద్ద అంగన్వాడీలు రిలే నిరాహార దీక్ష చేశారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ వర్కర్స్ యూనియన్ గౌరవ అధ్యక్షుడు కె.బాస్కర్‌రెడ్డి, ప్రాజెక్టు అధ్యక్షురాలు డి.మదార్‌బి మాట్లాడుతు జగన్‌మోహన్‌రెడ్డి ప్రతిపక్ష హోదాలో తెలంగాణ కంటే ఎక్కువ వేతనాలు ఇస్తామని హామీ ఇచ్చారని అది ఇంత వరకు అమలు చేయలేదని, సుప్రీం కోర్టు తీర్పు ప్రకారం అంగన్వాడీల సమస్యలు పరిష్కారించకుండా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు నిర్లక్ష్యం చేస్తున్నాయన్నారు. రాష్ట్రంలో ఉన్న మినీ అంగన్వాడీ కేంద్రలను మెయిన్ కేంద్రాలుగా మార్చాలని, వారికి ప్రమోషన్లు ఇవ్వాలని, రిటైర్డ్‌మెంట్ బెనిఫిట్ రూ.5లక్షలకు పెంచాలని, ఆఖరి వేతనంలో 50శాతం పెన్సన్ ఇవ్వాలని, రిటైర్డ్‌మెంట్ పరిమితిని పెంచాలని, పెండింగ్ బకాయి బిల్లులు వెంటనే చెల్లించాలని వారు డిమాండ్ చేశారు. సాయంత్రం 5 గంటలకు నిమ్మరసం ఇచ్చి దీక్షను విరమింప చేశారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ కార్యకర్తలు హారిత, శ్రీలత, శివలక్ష్మి, స్వాతి, పద్మ, నాగమణి, శ్రీదేవి,రాజమ్మ తదితరులు పాల్గొన్నారు.

## టీబి పేషెంట్స్‌కు ఫుడ్ కిట్ల పంపిణి



**వెలుగోడు,నవంబర్ 18,ప్రభాతవార్త:** ప్రధాన మంత్రి టీబి ముక్త్ భారత్ అభియాన్‌లో భాగంగా వెలుగోడు కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌లో టీబి యూనిట్ సూపర్‌వైజర్ రాజు ఆధ్వర్యంలో టీబి పేషెంట్స్ కు ఫుడ్ బాస్కెట్స్ అందజేశారు. శనివారం మండల పరిధిలోని పిహెచ్‌సి మోత్కూరు వేల్పనూరు పరిదిలో ఉన్న 35 మందికి అందజేశారు. ప్రతి ఆరు నెలలకు ఒకసారి చికిత్స కాలంలో టీబి వ్యాధి గ్రస్తులకు న్యూట్రేషన్ ఫుడ్ బాస్కెట్స్ ఇవ్వడం జరుగుతుందని, వీటిని పవర్‌గ్రిడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా లిమిటెడ్ సంస్థ వారు అందజేస్తారని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో డా.గోపాలక్రిష్ణ, డా.సాయిప్రదీప్, డా.సులోచన, డా.ఇక్రమ్ అలిఖాన్ తదితరులు పాల్గొన్నారు.

## దేవనకొండలో గ్రంథాలయ ఉత్సవాలు



**దేవనకొండ,నవంబరు 18,ప్రభాతవార్త :** జాతీయ గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా దేవనకొండ మండలంలోని ఎఫ్ఆర్ హైస్కూల్‌లో గ్రంథాలయ వారోత్సవాలు శనివారం ఘనంగా జరిగాయి. ఈ సందర్బంగా పాఠశాలలోని విద్యార్థులకు ఆటల పోటీలు నిర్వహించారు. ఈ పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేశారు. గ్రంథాలయ వారోత్సవాల సమావేశంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు బి ఉచ్చీరప్ప,కరస్పాండెంట్ పి రఘునాథ్‌లు మాట్లాడుతూ విద్యార్థులు చదువుతో పాటు పుస్తకాలు పఠనం చేయాలని,మంచి పుస్తకాలు ఎక్కడైతే దొరికితే వాటిని కొనుగోలు చేసి తమ ఇళ్లలో జాగ్రత్తగా భద్రపరచుకోవాలన్నారు. సమయం దొరికినప్పుడు పుస్తకాలను ఎంత ఎక్కువగా చదివితే అంత తెలివితేటలు విద్యార్థులకు పెరుగుతాయన్నారు. పెద్దవాళ్ల చినిగిన చొక్కానైనా తొడుక్కో..మంచి పుస్తకాన్ని కొనుక్కో అన్నారన్నారు. ఈ కార్యక్రమంలో లైబ్రేరియన్ వెంకటరమణ,పాఠశాల ఉపాధ్యాయులు వీరప్రకాష్,రంగస్వామి,పాండురంగడు,గోపాల్,పి శ్రావణి,స్రవంతి,లక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

## అడవి పందుల ఉచ్చులో పడి రైతు మృతి ?



**కొత్తపల్లి,నవంబర్18,ప్రభాతవార్త :** మినుము పంటకు నీరు పెట్టేందుకు వెళ్లి పొలంలో అనుమాన స్పందంగా రైతు మృతి చెందిన సంఘటన మండలంలోని కొక్కెరంచ గ్రామంలో చోటుచేసుకుంది. స్థానికులు,పోలిసులు తెలిపిన వివరాల ప్రకారం కొక్కెరంచ గ్రామానికి చెందిన ఈడిగ నాగేశ్వరగౌడు (61) రాత్రి వేళలో విద్యుత్ సరఫరా ఉండటంతో శుక్రవారం రాత్రి తాను సాగుచేసిన మినుము పంటకు నీరు పెట్టేందుకు వెళ్లాడు. విద్యుత్ సరఫరా సమయం అయిపోయిన అతను ఇంటికి రాకపోవడంతో కుటుంబీకులు ఫోన్ చేశారు.సమాధానం ఇవ్వకపోవడంతో బోర్ వద్దకు వచ్చి చూసే సరికే విగితజీవిగా పడి ఉండటాన్ని చూసి శోకసంద్రంలో మునిగిపోయారు.పక్కపొలంలోని వారు అడవి పందుల కోసం పెట్టిన విద్యుత్ తగిలి మృతిచెందితె తమ బోర్ వద్దకు తీసుకోని వచ్చి వేశారని మా బోర్ వద్దకు నేను వచ్చేసారికి ముగ్గురు వ్యక్తులు ఉన్నారని వారు నన్ను చూసి పరారయ్యారని మృతుడి కుమారుడు వినోద్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తూ చేస్తున్నట్లు ఎస్సై హుస్సేన్‌భాష తెలిపారు. మృతుడికి భార్య ప్రభావతి,కుమారుడువినోద్,కుమార్తె అనూష ఉన్నారు.పోలిస్ లు సంఘటన స్థలాన్ని పరిశీలించి విచారణ చేపట్టారు.

## అధ్వానంగా మారిన రహదారులు కనిపించవా....

- ఆంధ్రప్రదేశ్ అంతటా ధ్వంసమైన రహదారులు
- టీడీపీ, జనసేన పార్టీల నాయకుల ఆరోపణ



**కౌతాళంరూరల్, నవంబర్18, ప్రభాతవార్త;** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఎక్కడ చూసినా రహదారులు అధ్వానంగా మారాయని టీడీపీ నాయకులు కాశీ విశ్వనాథ్, డాక్టర్ రాజానంద్, రహమాన్, జనసేన నాయకులు రామంజి, మహబూబ్ అన్నారు. ఈ మేరకు శనివారం జనసేన, టీడీపీ పార్టీల నాయకులు గుంతల ఆంధ్రప్రదేశ్‌కు దారేదీ గుంతల రోడ్లతో ఎన్నాలు మనకు ఈ పాట్లు జగన్‌రెడ్డి కళ్లు తెరవండి అనే యాష్ ట్యాగ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామాల రోడ్లు, పట్టణాల ప్రధాన రోడ్లు కూడా గుంతలమయంగా మారాయన్నారు. నిత్యం ప్రజలు రోడ్డు ప్రమాదాలబారిన పడుతున్నా సీఎంకు కనిపంచదా అంటూ ప్రశ్నించారు. వచ్చే ఎన్నికల్లో జగన్‌మోహన్‌రెడ్డికి ఓటుతో బుద్ధి చెప్పాలని వారు ప్రజలకు సూచించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ, జనసేన పార్టీల నాయకులు రాజబాబు, గొట్టయ్య, బుడదొడ్డి నరసప్ప, మల్లికార్జున, అంజి, మహ్మద్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు పోటీతత్వం అవసరం



**గడివేముల, నవంబర్18, ప్రభాతవార్త;** విద్యార్థులకు పోటీ తత్వం అవసరమని, చదువులో రాణించాలని గ్రంథాలయ అధికారి వి.వెంకటేశ్వరరెడ్డి అన్నారు. ఈ మేరకు శనివారం గడివేముల శాఖ గ్రంథాలయంలో 56వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా విద్యార్థులకు జెడ్పీ హైస్కూల్‌లో వ్యాసరచన పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో 8వ తరగతి, 9వ తరగతి, 10వ తరగతి విద్యార్థినీ, విద్యార్థులు 66 మంది పాల్గొన్నారు. ఈ విద్యార్థినీ, విద్యార్థులకు భారతదేశ ప్రజాస్వామ్యంలో ఓటు విలువ, స్వాతంత్ర్య ఉద్యమంపై మరియు సమాజంపై గ్రంథాలయాల పాత్ర అనే అంశంపై వ్యాసరచన పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రంథాలయాధికారి వి.వెంకటేశ్వరరెడ్డి మాట్లాడుతూ విద్యార్థుల్లో నెలకొన్న ప్రతిభను వెలికితీసేందుకే విద్యార్థులకు ఇలాంటి ప్రతిభా పరీక్షలు నిర్వహిస్తామన్నారు. ప్రతిభ కనబరిచిన విద్యార్థినీ, విద్యార్థులకు ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులను ప్రదానం చేస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఇన్‌చార్జి హెచ్‌ఎం మస్తాన్, టీచర్ వెంకటేశ్వర్లు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ధి,సంక్షేమ ఫలాలు సాధ్యం..!



**హొళగుంద,నవంబరు 18,ప్రభాతవార్త** కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ధి,సంక్షేమ ఫలాలు సాధ్యమవుతాయని కాంగ్రెస్ పార్టీ జిల్లా సహాయ కార్యదర్శి ఎం అమానుల్లా అన్నారు. రాష్ట్ర అధ్యక్షులు గిడుగు రుద్రరాజు,జిల్లా అధ్యక్షులు బాబురావుల ఆదేశాల మేరకు శనివారం మండల కేంద్రమైన హొళగుందలో రైతులు,నిరుద్యోగుల గురించి మాట్లాడారు. రైతులు,నిరుద్యోగులు కాంగ్రెస్ పార్టీ వైపు చూస్తున్నారన్నారు. త్వరలో జరిగే అసెంబ్లీ ఎన్నికల్లో తెలంగాణ,రాజస్థాన్,మధ్యప్రదేశ్,చత్తీస్‌ఘడ్, మిజోరం రాష్ట్రాల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తుందని ధీమా వ్యక్తం చేశారు.2024ఎన్నికల్లో ఏపిలో కూడా గిడుగు రుద్రరాజు నాయకత్వంలో కచ్చితంగా కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తుందన్నారు. అందరు కలిసికట్టుగా కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి వేయించి గెలిపించాలని కోరారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి రాహుల్‌గాంధీ ప్రధాని అయితే ఆంధ్రప్రదేశ్‌కు ప్రత్యేక హోదాపై మొదటి సంతకం చేస్తారన్నారు. ప్రత్యేకహోదా వస్తే అనేక ప్రాజెక్టులు,పరిశ్రమలు వస్తాయని నిరుద్యోగ సమస్యలు తీరుతాయని ఇంకా ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు జరుగుతాయన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పరసప్ప,ఆలూరు పీరాసాబ్,మైనార్టీ నాయకులు కాజప్ప,సాయిబాబా, వీరన్న,బోయ సీతప్ప,హరిజన నరసప్ప,బోయ రామారావు,ఎహసాన్,వందవాగిలి మాబు,సయ్యద్ ఫైజాన్,అబుబక్కర్,ఖలీద్,ఖలీల్ ఫరూక్,కురువ ఈరన్న,జావీద్,రాజాసాబ్ తదితరులు పాల్గొన్నారు.

## విధ్యార్థులకు బహుమతులు పంపిణీ



**పెద్దకడబూరు,నవంబర్ 18,ప్రభాతవార్త:** గ్రాంధాలయ వారోత్సవాల్లో భాగంగా మండల పరిదిలోని జాలవాడి గ్రామంలో ఎంపిపిఎస్ పాఠశాల నందు విద్యార్థులకు నిర్వహించిన ఆటల,క్విజ్ పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు శనివారం పాఠశాలలో ప్రత్యేక కార్యక్రమం ఉర్పాటు చేసి గ్రామ ఉపసర్పంచ్ పఠాన్ ఉసేని చేతులమీదుగా బహుమతులు పంపిణీ చేశారు.ప్రతిభ కనపరచిన విద్యార్థులకు హెచ్‌ఎం విక్టోరియమ్మ,లైబ్రేరియన్ ఆశాజ్యోతి అభినందనలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు నాగరాజు,సుజాత,శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రంలో మొదటగా రోడ్లు వేయండి ముఖ్యమంత్రి



**నూగూరు(మంత్రాలయం),నవంబర్ 18,ప్రభాతవార్త:** సంక్షేమ పథకాలకు రూ.కోట్లు వెచ్చిస్తున్న రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ప్రజకు అత్యవసరమైన రోడ్లు మొదటగా వేయించాలని టిడిపి రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాస్‌రెడ్డి అన్నారు.శనివారం మండల పరిధిలోని అడుగుడుగునా గతుకులు పడిన సూగూరు-బూదూరు రోడ్డును టిడిపి మిత్రపక్షమైన జనసేన నాయకులతో కలిసి పరిశీలించారు.గుతు కులు పడిన రోడ్డుపై ప్రజలు ప్రయాణించాలంటే తీవ్ర ఇబ్బందలు పడుతున్నట్లు తెలిపారు.మంత్రాలయం నియోజకవర్గంలోని రోడ్ల పరిస్థితి ఎంఎల్ఏకు కనిపించడం లేదా అంటూ ప్రశ్నించారు.నియోజ కవర్గంలోనిమాలపల్లి-కోసిగి, కోసిగి-హాల్వి అలాగే పెద్దకడబూరు మండలంలోని కంబళదిన్నె-ఎమ్మిగనూరు ఇలా చెప్పుకుంటూ పోతే ఎక్కడ కూడా రోడ్లు వేయలేదనివిమర్శించారు.రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో టిడిపి-జనసేన ప్రభుత్వం రాగానే మొదటగా రోడ్డు వేయిస్తామని ప్రజలకు హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు లక్ష్మణ్ణ,తెలుగు రైతు జిల్లా కార్యదర్శి మల్లికార్జున,ఎల్లారెడ్డి,భాస్కర్‌రెడ్డి,విజయరామిరెడ్డి,తిక్కస్వామి, నాగరాజు,రాగన్న,రవి,సుజ్ఞానం,ఇశ్రాయేలు,జనసేన మండల నాయకులు యేసేపు,సురేష్,ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

## శ్మశానం హద్దుల కోసం సర్వే



**మిడుతూరు, నవంబర్18, ప్రభాతవార్త;** మండల కేంద్రమైన మిడుతూరులో శ్మశానం హద్దుల కోసం శనివారం సర్వే నిర్వహించడం జరిగింది. నంద్యాల రహదారి ఇరువైపులనున్న శ్మశానంలో కంపచెట్లు విపరీతంగా పెరగడంతో హద్దుల విషయంలో గందరగోళం నెలకొంది. దీంతో మండల సర్వేయర్ వెంకటకృష్ణ, ఉపేంద్రరెడ్డిలు శ్మశానం హద్దులను గుర్తించే ప్రయత్నం చేశారు. శ్మశాన హద్దుల విషయంలో ఎవరికైనా అభ్యంతరం ఉన్నా రాతపూర్వకంగా మా దృష్టికి తీసుకొస్తే వాటిని పరిశీలించే ప్రయత్నం చేస్తామని, సమస్యను తహసీల్దార్ ప్రకాష్‌బాబు దృష్టికి తీసుకెళ్లి చర్చించి శ్మశానం హద్దులను గుర్తించి రాళ్లను ఏర్పాటు చేయడం జరుగుతుందని సర్వేయర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్‌యార్డు చైర్మన్ తువ్వ చిన్నమల్లారెడ్డి, ఉప సర్పంచ్ తువ్వ లోకేశ్వర్‌రెడ్డి, ఆర్ఐ మహ్మద్‌హుసేన్, ఏఎస్ఐ సుబ్బయ్య, బక్కన్న, వీఆర్ఏలు, తదితరులు పాల్గొన్నారు.

## అర్టిసి బస్సు, ట్రాక్టరు డీ వాగులో పడ్డ ట్రాక్టరు



**కోవెలకుంట్ల, నవంబరు 18,ప్రభాతవార్త :** కోవెలకుంట్ల, కంపమల్ల మెట్ట మధ్య ఉన్న కుంద వాగు వద్ద ట్రాక్టరు అర్టిసి బస్సు డీ కొనడముతో ట్రాక్టరు వాగులో పడింది.అళ్లగడ్డ నుండి కోవెలకుంట్లకు వెళ్లుతున్న అర్టిసి బస్సును కుందవాగు వద్ద వరిచెత్త లోడు వస్తున్న ట్రాక్టరు డీకొట్టడము జరిగింది.దీనితో ట్రాక్టరు వాగులో పడి పోవడముతో అందులో ఉన్న వారికి స్వల్ప గాయలు కావడముతో అసుపత్రికి తరలించారు.

## అంజనేయస్వామి మహోత్సవం



**గోనెగండ్ల నవంబరు 18 ప్రభాతవార్త :** మండల పరిధిలోని ఎన్నెకండ్ల గ్రామంలో కార్తీకామాసం మొదటి శనివారం పర్వదినాన్ని పురస్కరించుకొని అంజనేయ స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. గ్రామంలోని భక్తులు ఉదయం నుంచే పెద్దఎత్తున దేవాలయం ప్రత్యేక పూలతో అలంకరించారు.స్వామి వారిని వీరశైవమతం పీఠాధిపతి శివయ్య స్వామి విగ్రహానికి సుంగంధపుష్పాలతో అందంగా అలంకరించారు.ఆకుపూజ, బిల్వార్చన,మహామంగళహారతి,అంజనేయాష్టకం నిర్వహించారు.సాయంత్రం భజన కార్యక్రమం నిర్వహించారు.ఈ పూజ కార్యక్రమంలో మహిళలు,పిల్లలకు,పెద్దలు యువకులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.

## రైతులకు పంట నష్టపరిహారం అందించాలి



**ఆదోనిలీగల్, నవంబర్18, ప్రభాతవార్త;** తీవ్ర వరాభావ పరిస్థితుల కారణంగా పంటలను సాగుచేసి నష్టపోయిన రైతులకు పంట నష్టపరిహారం అందించాలని ఆదోని కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి దేవిశెట్టి ప్రకాష్, కర్నూలు జిల్లా మైనార్టీ కాంగ్రెస్ పార్టీ చైర్మన్ ఎంఎండీ నూర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ మేరకు శనివారం ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ, కర్నూలు జిల్లా కాంగ్రెస్ కమిటీ ఆదేశాల మేరకు ఆదోని మండలం కరువు పరిస్థితులపై ప్రజా సమస్యలపై మండల కాంగ్రెస్ కార్యకర్తలతో కలిసి స్థానిక పార్టీ కార్యాలయంలో సమావేశమై చర్చించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండలంలోని 40 పల్లెల్ల వర్షాలు లేక ఎక్కడ వేసిన పంటలు అక్కడే ఎండిపోయాయన్నారు. ప్రతి రైతుకు ఎకరాకు రూ.30 వేలు చొప్పున పంట నష్టపరిహారం అందించి ఆదుకోవాలన్నారు. ఈ సమావేశంలో కాంగ్రెస్‌పాఆర్టీ కర్నూలు జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు బి.హనుమంతు, నెట్టేకల్ నాగరాజు, కుప్పగల్ అయ్యప్ప, కల్లుబావి రామన్న, బల్లేకల్ నరసయ్య, దొడ్డనగేరి లక్ష్మన్న, ఏజెంట్ నరసప్ప, జాలమంచి గోపాల్, ఏజెంట్ నరసప్ప, యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు ఖలందర్, అమరావతినగర్ రామకృష్ణ, బేగం కాశీం తదితరులు పాల్గొన్నారు.

## 30గంటల దీక్షను జయప్రదం చేయండి

**దేవనకొండ,నవంబరు 18,ప్రభాతవార్త :** కృష్ణా జలాల పున:పంపిణీపై గెజిట్ నోటిఫికేషన్ రద్దు కోరుతూ కరువు నివారణ సహాయక చర్యలు చేపట్టాలని నవంబరు 20,21తేదీల్లో విజయవాడలో జరుగు 30గంటల నిరసన దీక్షను జయప్రదం చేయాలని సిపిఐ మండల కార్యదర్శి నరసరావు కోరారు. శనివారం సిపిఐ కార్యాలయంలో కరువుపై సిపిఐ 30గంటల నిరసన దీక్ష గోడపత్రికలు విడుదల చేశారు. ఈ సందర్భంగా సిపిఐ మండల కార్యదర్శి నరసరావు మాట్లాడుతూ ప్రభుత్వం కరువు సహాయక చర్యలు చేపట్టే వరకు రాష్ట్రస్థాయిలో ఉద్యమాలకు సమయాత్తం కావాలని పిలుపునిచ్చారు. తెలంగాణ ఎన్నికల్లో లబ్ది పొందడానికి మోడీ ప్రభుత్వం కృష్ణా జిల్లాల వివాదాన్ని తెరపైకి తీసుకువచ్చిందని దీని ద్వారా ఏపికి అన్యాయం చేయాలని చూస్తోందని విమర్శించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల నాయకులు ప్రసాద్,రామాంజనేయులు,సుల్తాన్,రవి,భాష,శ్రీనివాసులు, భాస్కర్, రామాంజి తదితరులు పాల్గొన్నారు.

## 'గుండం అంజనేయస్వామికి విశేష పూజలు'

**కోరుమానుపల్లె(కొలిమిగుండ్ల), నవంబరు 18, ప్రభాతవార్త :** కొలిమిగుండ్ల మండలంలోని కోరుమానుపల్లె సమీపంలో వెలసిన ప్రసిద్ధ పుణ్యక్షేత్రం శ్రీగుండం అంజనేయస్వామి ఆలయంలో కార్తీక మాసం మొదటి శనివారం పురస్కరించుకొని విశేష పూజలు నిర్వహించారు. స్వామివారికి ప్రీతికరమైన పంచామృత అభిశేఖం, ఆకుపూజ, విశేష పూజలు, అర్చనలు నిర్వహించారు. అనంతరం భక్తులకు పెద్ద ఎత్తున అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వైసీపీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి ఇటిక్యాల బాలిరెడ్డి దంపతులు ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. వైసీపీ నాయకులు కొండయ్యగౌడు, ఎంపిటిసి కోరుమానుపల్లె రామక్రిష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు. అనంతరం అక్కడే సమీపంలో నూతనంగా నిర్మిస్తున్న రామాలయాన్ని బాలిరెడ్డి సందర్శించారు.

## జగనన్న కాలనీలో స్థలాలను విక్రయించకూడదు కొనుగోలు చేయకూడదు



**పత్తికొండ,నవంబర్18,ప్రభాతవార్త:** పత్తికొండ పట్టణంలోని ఆదోని రోడ్డులో గల జగనన్న కాలనీలో ఎవరైనా స్థలాలు విక్రయించకూడదని అలాగే కొనుగోలు చేయకూడదని తహసీల్దార్ విష్ణుప్రసాద్ తెలిపారు.చిన్నహుల్తి రెవెన్యూ పరిధిలో జగనన్న కాలనీలో 130/2 సర్వేనంబర్‌లో వీఆర్వో బినామీ పేర్లతో నాలుగు పట్టాలు తీసుకుని 147,148,149 బోగస్ పట్టాలు పొందిన వీఆర్వో వాటిని అమ్ముకోవడం జరిగింది.జగనన్న కాలనీలో స్థలాలను రెవెన్యూ అధికారులు ఎవరికి చేతనైంత వారు బినామీ పేర్లతో పట్టాలు పొంది అమ్ముకుంటున్నారని ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పేదలకు ఇళ్ల కోసం పట్టాలు పంపిణీ చేస్తే వీఆర్వోలు అమ్ముకోవడం జరుగుతుందన్నారు.జగనన్న కాలనీలో ప్రభుత్వం ఏర్పాటుచేసిన నియమనిబంధనలను ఉల్లంఘిస్తే చర్యలు తీసుకుంటామని తహసీల్దార్ హెచ్చరించారు.ప్లాట్లను ఆనుకుని ఉన్న పోరంబోకు భూములను కూడా ఆక్రమిస్తున్నారని ఆక్రమించుకోవడానికి హద్దుపద్దు లేకుండా పోతుందన్నారు.జగనన్న కాలనీలో ఇలాంటివి జరిగితే ఉన్నతాధికారులకు తెలియజేసి క్రిమినల్ కేసులు నమోదుచేస్తామని ఆయన హెచ్చరించారు.ఆక్రమణదారులు అక్రమంగా జగనన్న కాలనీలో మార్కింగ్ వేసి పునాదులు తీస్తున్న అధికారులు మాత్రం చొరవ చూపకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి.ఎవరివైనా లబ్ధిదారుల స్థలాలు ఆక్రమణకు గురైతే సంబంధిత లబ్ధిదారుడు పట్టాతీసుకుని తహసీల్దార్ కార్యాలయంలో సంప్రదించాలని గ్రామ సర్వేయర్ నాగేంద్ర సూచించారు.

## షేక్ ఫజుల్ రెహమాన్‌కు ఏపిఎస్‌పిఓఎస్‌గా పదోన్నతి



**ఎమ్మిగనూరు క్రైం, నవంబర్ 18 ప్రభాతవార్త:** తపాల ఉన్నతాధికారి, పోస్టల్ ఇన్స్పెక్టర్ షేక్ ఫజుల్ రెహమాన్‌కు ఏపిఎస్‌పిఓఎస్‌గా (అసిస్టెంట్ సూపరిండెంట్ ఆఫ్ పోస్టాఫీసెస్సు)భాధ్యతలు అప్పగించడం జరిగింది. అయితే తపాలా సమాచార సిబ్బంది ఐపిఓ రమేష్ రెడ్డి, పోస్టుమాస్టర్ గురు లింగయ్య, గోపాల్, దివాకర్, జావీదు బాషా, వెంకటరాముడు, వేణు గోపాల్, కౌలుట్లమ్మ, పద్మ, తిక్కయ్య, మాదన్న, బజారు పోస్టుమాస్టర్ యల్లయ్యల అధ్వర్యంలో షేక్ ఫజుల్ రెహమాన్‌కు శాలువా కప్పి, పూలమాలతో ఘనంగా సన్మాంచారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ తపాలా సమస్యలు ఏవైనా సరే నా దృష్టికి తీసుకురావాలని, అందుకు స్పందించి తర్వతగతిన పరిష్కరించేందుకు కృషి చేస్తానని తెలిపారు.

## మైపర్‌లో డయాబెటిస్‌పైన అవేర్నిస్ క్యాంపు



**కర్నూలు విద్య, నవంబరు 18, ప్రభాతవార్త:** కర్నూలు నగరంలోని ఏ క్యాంపు నందు గల మైపర్ కళాశాల యందు కిమ్స్ హాస్పటల్ సౌజన్యంతో మైపర్ ఎన్ఎస్ఎస్ యూనిట్ ద్వారా డయాబెటిస్ అవేర్‌నెస్ క్యాంపు నిర్వహించడం జరిగింది. ఈకార్యక్రమంలో కిమ్స్ ఆసుపత్రికి చెందిన డాక్టర్ సి గోపినాథ్‌రెడ్డి, సీనియర్ కన్సల్టెంట్, ఫిజిషియన్ అండ్ డయాబెటాలజిస్టు దాదాపు 200 మంది మైపర్ విద్యార్థులకు డయాబెటిస్ దానికి తీసుకోవాల్సిన ప్రివెంటివ్ మెజర్స్‌ను అలాగే డయాబెటిక్ భారీనపడిన వారు ఏవిధంగా లైఫ్ స్టైల్‌ను తీర్చిదిద్దుకోవాలో విద్యార్థులకు తెలియజేశారు. ఈకార్యక్రమంలో మైపర్ ప్రిన్సిపాల్ డా.జయరవికుమార్‌రెడ్డి, వైస్ ప్రిన్సిపాల్ ఎన్ఎస్ఎస్పీఓ కాసర్ల సురేష్, మరియు కిమ్స్ హాస్పటల్ మేనేజరు కె మోతిబాషా, మరియు ఇతర అధ్యాపకులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## జిల్లాని అన్ని రకాలుగా ఆదుకుంటాం..

:- ఆర్థిక శాఖ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డి

**కర్నూలు రూరల్,నవంబరు 18,ప్రభాతవార్త :** జిల్లాని అన్ని రకాలుగా ఆదుకుంటామని,కరువు మండలాలుగా ప్రకటించలేదని ఆందోళన వద్దు రెండవ జాబితాలో ప్రకటించాలని ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపామని రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి,జిల్లా ఇంచార్జ్ బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డి అన్నారు. శనివారం జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో జడ్‌పి చైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డి అధ్యక్షతన గ్రామీణ నీటి సరఫరా-పారిశుద్ధ్యం,వ్యవసాయం,గృహ నిర్మాణ శాఖ అంశాలపై నిర్వహిస్తున్న జిల్లా పరిషత్ సర్వసభ్య సమావేశం శనివారం జరిగింది. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ డా.జి సృజన,నంద్యాల జిల్లా కలెక్టర్ డా. మనజీర్ జిలాని సమూన్,నందికోట్కూరు శాసనసభ్యులు తోగూరు ఆర్థర్,నంద్యాల జెసి రాహుల్‌కుమార్‌రెడ్డి,కర్నూలు,నంద్యాల జిల్లాల జడ్‌పిటిసిలు,ఎంపిపిలు,జిల్లా అధికారులు పాల్గొన్నారు. జలజీవన్ మిషన్ కింద నిధులు పుష్కలంగా ఉన్నాయని చేపట్టిన పనులకు వెంటనే బిల్లులు మంజూరు అవుతాయని మంత్రి తెలిపారు. జిల్లా కలెక్టర్ సృజన మాట్లాడుతూ జిల్లాలో ఇప్పటివరకు 24మండలాలను కరువు మండలాలుగా ప్రకటించడం జరిగిందని అలాగే కర్నూలు (రూరల్),తుగ్గలి మండలాలను కూడా కరువు మండలాలుగా ప్రకటించేందుకు రాష్ట్ర ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపడం జరిగిందన్నారు.

## గ్రామాల అభివృద్ధికే గడప గడపకు మనప్రభుత్వం నిధులు



**చాగలమర్రి,నవంబర్18,ప్రభాతవార్త:** ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి గడప గడపకు మనప్రభుత్వం కింద గ్రామాలను అభివృద్ధి చేసేందుకు నిధులను విరివిగా మంజూరు చేస్తున్నారని ఆళ్లగడ్డ శాసనసభ్యులు గంగుల బిజేంద్రారెడ్డి తెలిపారు. శనివారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో గొడిగనూరు, చిన్నవంగలి,మల్లెవేముల గ్రామ సచివాలయాల పరిధిలోని గ్రామాల్లో గడప గడపకు మనప్రభుత్వం కార్యక్రమం పూర్తికావడంతో పలు అభివృద్ధి పనులు చేపట్టుటకు ఎమ్మెల్యే అధికారులతో,ప్రజాప్రతినిధులతో,వైసీపీ నాయకులతో సమీక్షా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం పూర్తయిన ప్రతి గ్రామ సచివాలయ పరిధిలోని గ్రామాల అభివృద్ధికి రూ.20లక్షలు ప్రభుత్వం మంజూరు చేస్తుందని తెలిపారు.ఈ నిధులతో సీసీ రోడ్లు,మురికికాలువలు,తాగునీటి సౌకర్యం,విద్యుత్‌తోపాటు పలు మౌలిక వసతులు కల్పించేందుకు ఖర్చు చేయాల్సి ఉంటుందన్నారు.గ్రామ సచివాలయానికి రూ.20లక్షలతోపాటు జాతీయ ఉపాధి హామీ కింద మరో రూ.20లక్షలు అందుతాయని తెలిపారు.ఏయే గ్రామాల్లో ఏయే పనులు చేపట్టాలలో సర్పంచ్‌లు,ఎంపిటిసిలు,అధికారులతో చర్చించారు.నియోజకవర్గ పరిధిలోని 90సచివాలయాలకు గాను 73 సచివాలయాలకు రూ.14.60కోట్ల నిధులతో సచివాలయ పరిధిలోని గ్రామాలకు అన్ని మౌలిక వసతులను ఏర్పాటు చేస్తామన్నారు.గడప గడపకు మన ప్రభుత్వం ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రత్యేక చొరవ తీసుకుని గ్రామాల అభివృద్ధి లక్ష్యంగా ఎమ్మెల్యేలను ఇంటింటికి వెళ్లి ప్రజా సమస్యలను తెలుసుకోవాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో వచ్చిన సమస్యలను అక్కడిక్కడే పరిష్కరించేందుకు కృషి చేస్తున్నమన్నారు.తమ ప్రభుత్వం నిరంతరం ప్రజా సంక్షేమం కోసం పాటుపడుతుందన్నారు.ఈ సమావేశంలో మండల అధ్యక్షులు వీరభద్రుడు,జిల్లా జేసీఎస్ కోఆర్డినేటర్ షేక్ బాబులాల్, మండల కన్వీనర్ కుమార్‌రెడ్డి,ఎంపిటిసిలు పత్తినారాయణ,లక్ష్మిరెడ్డి,ఎంపిడివో మహబూబ్ దౌలా,తహసీల్దార్ సుభద్రమ్మ,ఏఈలు కొండారెడ్డి,షాజహాన్,జగ్గయ్య,షఫివుల్లా,సర్పంచ్‌లు సంజీవరాయుడు, దస్తగిరిరెడ్డి, మౌలిబాషా,ఈదుల సరోజమ్మ,ఉపసర్పంచ్ వెంకటసుబ్బారెడ్డి,నాయకులు గణేష్‌రెడ్డి,శేషు రమేష్,రామగురివిరెడ్డి,సింగిల్‌విండో అధ్యక్షులు దస్తగిరి,కోఆప్షన్ సభ్యులు ఇబ్రహీం,బ్రహ్మానందరెడ్డి, జ్యోతిరెడ్డి,పెద్దరాముడు,వెంకట్రామిరెడ్డి,బాబుల్‌రెడ్డి,స్వామిరెడ్డి,దస్తగిరిరెడ్డి,సంజీవరాయుడు పాల్గొన్నారు.

## ఆర్ఎస్ఎస్ భావజాలాన్ని మోడీ ప్రభుత్వం తీసుకువస్తుంది

-సనాతన ధర్మం పేరిట మహిళలను ఒంటింటి కుందేలుగా మారుస్తుంది



**నంద్యాల, నవంబరు 18, ప్రభాతవార్త:** ఆర్ఎస్ఎస్ మోడీ ప్రభుత్వం తీసుకువస్తుందని సనాతన ధర్మం పేరిట మహిళలను ఒంటింటి కుందేలుగా మారుస్తున్నారని మహిళా సమాఖ్య జాతీయ నాయకురాలు డా.శాంతి పేర్కొన్నారు. నంద్యాల్లో ఏపీ మహిళా సమాఖ్య 15వ రాష్ట్ర మహాసభలు జరుగుతున్నాయి. రెండవ రోజు కొండపల్లి కోటేశ్వరమ్మ ప్రాంగణంలో ఘనంగా ప్రారంభించారు. సీనియర్ జాతీయ నాయకురాలు డా.సంజీవమ్మ జెండావిష్కరణ చేశారు. రాష్ట్ర నాయకురాలు నక్కిబాలమ్మ, అమరవీరుల స్థూపాన్ని అవిష్కరించారు. అనంతరం డా.శాంతి మాట్లాడుతూ బాలికల పెండ్లి వయస్సును కేంద్ర ప్రభుత్వం 21 సంవత్సరాలకు పెంచిందని కానీ బాల్య వివాహాలు అరికట్టలేకపోతుందన్నారు. మహిళలకు 33 శాతం రిజర్వేషన్ చట్టం చేశారే కానీ వాటిని అమలుచేయకపోవడం దారుణమన్నారు. మహిళా రిజర్వేషన్ బిల్లు కేవలం ఎన్నికల లబ్ధికోసమే అని వారు విమర్శించారు. సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి ముప్పాళ్ళ నాగేశ్వర్‌రావు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రామాంజనేయులు, జిల్లా కార్యదర్శి రంగనాయుడులు మాట్లాడారు. కార్యక్రమంలో మహిళా సమాఖ్య రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు జయలక్ష్మి, దుర్గా భవానీ, అక్కినేని వనజా, అరుణ, విమల, సంధ్యకుమారి, యామినితో పాటు సిపిఐ జిల్లా కార్యదర్శి బాబా ఫక్రుద్దీన్, పట్టణ సహాయ కార్యదర్శి ప్రసాద్, సోమన్న, సుబ్బరాయుడు, శ్రీను, చెన్నయ్యతో పాటు పెద్ద సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు.

